



అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 01 జూన్ 2025 | పేజీలు : 04


# అంగరంగ వైభవంగా లక్ష్మీవేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠ





వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు కేతిరెడ్డి పెద్దారెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, శైలజానాథ్‌లు ◄ లక్ష్మీవేంకటేశ్వరస్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం

- గోవింద నామస్మరణతో మారుమోగిన ఆలయం
- విగ్రహ ప్రతిష్ఠకు హాజరైన మాజీ ఎమ్మెల్యేలు
- స్వామివారి దర్శనానికి పోటెత్తిన భక్తులు





వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, తదితరులు, స్వామివారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

**యల్లనూరు, మే 31 ప్రభాతవార్త**

మండలంలోని తిమ్మంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామివారి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుండి ఈ వేడుకలను నిర్వహిస్తు న్నారు. ఇందులో భాగంగా శనివారం ఉదయం యంత్రప్రతిష్ఠ, బింబప్రతిష్ఠ, బింబ ప్రాణప్రతిష్ఠ, లక్ష్మీవేంకటేశ్వరస్వామి బింబదర్శనము తదితదర పూజా కార్యక్రమాలను వేదపండితులు అర్చకం లక్ష్మీనారాయణప్రసాదుశర్మ, వజ్జల శేషగిరిశర్మలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. విగ్రహప్రతిష్ఠ వేడుకలకు మండలంతో పాటు వివిధ గ్రామాల నుండి పెద్దఎత్తున తరలిరావడంతో ఆలయం భక్తులతో పోటెత్తింది. గోవిందనామస్మరణతో ఆలయం మారుమ్రోగింది. ఈ వేడుకలకు మాజీ ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, ఉషశ్రీచరణ్, దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, సాకే శైలజానాథ్, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపి గోరంట్ల మాధవ్, తదితర ప్రముఖులు హాజరయ్యారు. వారికి ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే రాతి దూలం పోటీలను మాజీ ఎమ్మెల్యేలు కేతిరెడ్డి పెద్దారెడ్డి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, వైఎస్ఆర్ హాస్పిటల్ కేతిరెడ్డి మోహన్‌రెడ్డిలు ప్రారంబిం చారు. వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రామాంజనేయరెడ్డి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

### గొటుకూరు గ్రామంలో ఇంటి వద్దకే వెళ్లి

# పెన్షన్ పంపిణీ చేసిన ఆర్థిక శాఖ మంత్రి

- రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి గ్రామస్థాయి నాయకులు ప్రతి ఒక్కరూ పాలుపంచుకుంటూ పెన్షన్ పంపిణీ చేపడుతున్నాం....
- ప్రభుత్వం మీ వెంట ఉంది అనే నమ్మకాన్ని కల్పించడమే పేదల సేవలో ప్రభుత్వం ప్రధాన ఉద్దేశం..
- భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయనటువంటి అతి పెద్దఎత్తున పెన్షన్ల పంపిణీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది..
- మాటను నిలబెట్టుకోవాలనే ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఇవాళ ప్రతి ఒక్క హామీని అమలు చేస్తున్నారు
- రాబోయే కాలంలో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకం అమలు చేస్తాం..
- నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసిన ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.



పింఛన్లను పంపిణీ చేస్తున్న ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ తదితరులు





**కూడేరు, మే 31 ప్రభాతవార్త**

కూడేరు మండలం గొటుకూరు గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతినెలా ఒకటో తారీకుగానీ, అది ఆదివారం అయితే అంతకు ముందు రోజు పేదల సేవలో పేరుతో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతోందన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కూడా ప్రతి నిరుపేద పెన్షన్ దారుడికి కూడా ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గర నుంచి గ్రామస్థాయి నాయకుల వరకు ప్రతి ఒక్కరూ పాలుపంచుకుంటూ సమాజంలో ఉన్న ప్రజానీకంతో మమేకమవుతూ ఈ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. పేదల సేవలో ప్రభుత్వం ప్రధాన ఉద్దేశం ప్రభుత్వం మీ వెంట ఉంది అనే నమ్మకాన్ని కల్పించడంతోపాటు క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను తెలుసుకునేందుకు ఎప్పటికప్పుడు ఇదొక అవకాశంగా భావిస్తున్నామన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయనటువంటి అతి పెద్దఎత్తున పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేస్తోందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వచ్చిన మొత్తంకన్నా కూడా విభజించినటువంటి రాష్ట్రంలో ఇవాళ ఖర్చు పెడుతున్నటువంటిది చాలా ఎక్కువ మొత్తమని, 4 వేల నుంచి 15 వేల రూపాయలు వరకు దాదాపు 60 లక్షల మందికి పెన్షన్లు ఇవ్వడం జరుగుతోందన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్లుఇవ్వలేదని, ఇంత ఎక్కువ మందికి కూడా ఇవ్వలేదన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా, ఒకవైపు ప్రభుత్వాన్ని నడపడమే కష్టమైన పరిస్థితులు ఉన్నాయని, ఏ రోజుకారోజు సమస్యలను ఎదుర్కొంటూ ఉన్నా కూడా మాటను నిలబెట్టుకోవాలనే ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఇవాళ ప్రతి ఒక్క హామీని అమలు చేసే ప్రక్రియలో ముందుకు సాగుతోందన్నారు. రాబోయే కాలంలో రైతులు వ్యవసాయ పనులు మొదలుపెట్టే లోపలే రైతులకు ఇవ్వాల్సిన అన్నదాత సుఖీభవ, ఈ సీజన్ స్కూల్ ఓపెన్ అయ్యి చదువుతున్నటువంటి పిల్లలకి ఇవ్వాల్సిన తల్లికి వందనం పథకం డబ్బు కూడా వెంటనే విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఎంత భారమైన కూడా ఒకవైపు సంక్షేమ పథకాలు నడుపుతున్నామన్నారు. ఐదేళ్లపాటు గత ప్రభుత్వం పెట్టి పోయిన బకాయిలు 10 లక్షల కోట్లకు దాటినా బకాయిలు, వెంటనే ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులే 1 లక్ష 14 వేల కోట్లు పైచిలుకు ఉన్నాయన్నారు. తీవ్రమైనటువంటి ఒత్తిడిలో ఉన్నామని, ఒక వైపు ప్రభుత్వ ఆదాయం బొటాబొటిగా సరిపోతున్న పరిస్థితుల్లో వచ్చే ఆదాయం జీతాలు ఇవ్వడానికి, వడ్డీలు కట్టడానికి సరిపోతాఉంటే ప్రతిరోజు కూడా రేపు ఎలా గడపాలనే ఆలోచనతో ఉన్నామని, సంపద సృష్టి అనేటువంటిది గత ప్రభుత్వం చేయడం మూలానే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం విపరీతంగా పెట్టుబడులు తెస్తోందని, పరిశ్రమలు వస్తే ఒకవైపు రాష్ట్రానికి ఆదాయం పెరుగుతుంది, రెండవ వైపు యువతకు ఉపాధి కలుగుతుందన్నారు. ఇవాళ ఆర్సెలర్ మిట్టల్ అనే సంస్థ రెండు లక్షల కోట్లు పెట్టుబడి పెడుతున్నారంటే 4 ఏళ్లలో దాదాపు అందులో 10 శాతం 20 వేల కోట్లు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి జీఎస్టీ పన్నుల రూపంలో వస్తుందని, ఇలా పెట్టుబడులు వస్తే పన్నులు వస్తాయి, ఆ పన్నులతో పేదలను కాపాడుకునేటువంటి పనులు చేయొచ్చు, పేదలకు పథకాలు ఇవ్వచ్చుని, మరోవైపు ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగుపరచవచ్చున్నారు. ఇవేవీ లేకుండా ఐదేళ్లలో పరిశ్రమలను పారద్రోలి పెట్టుబడులు లేకుండా చేసి ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చినటువంటిది జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అని, మళ్లీ గాడిన పెట్టేటువంటి ప్రయత్నం చేస్తున్నామన్నారు. చాలా కష్టతరమైన పరిస్థితని, అయినా సరే చంద్రబాబు నాయుడు సుదీర్ఘ పాలనా అనుభవం కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో ప్రభుత్వాన్ని ఇవాళ ముందుకు నడిపించగలుగుతున్నామన్నారు. ఏది ఏమైనా ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు చేస్తామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో 2,77,834 మంది పింఛన్ దారులకు 124 కోట్ల రూపాయలను పంపిణీ చేస్తున్నామన్నారు. జూన్ 1వ తేదీ ఆదివారం సెలవు రోజు అయినందున ఒకరోజు ముందుగానే పింఛన్‌లను ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సజావుగా పింఛన్ల పంపిణీ చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, డీఆర్డీఏ పిడి శైలజ, తహసీల్దార్ మహబూబ్ భాష, ఎంపిడిఓ కుల్లాయిస్వామి, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, మండల కన్వీనర్ మురళి, మాజీ ఎంపీపీ బ్రహ్మయ్య, నాయకులు గొటుకూరు జయరాం, మహమ్మద్, కురుగుంట ప్రసాద్, భాస్కర్ గౌడ్, కుసాల నాగరాజు, పుట్టా నరేష్, జల్లిపల్లి చంద్ర, గాయత్రి, నారాయణపురం లక్ష్మన్న సర్పంచ్‌లు చోళసముద్రం వడ్డే రాజు, మీనుగ లలితమ్మ పాల్గొన్నారు.

# సోలార్ పథకాలు సద్వినియోగం చేసుకోండి

- జిల్లాలో త్వరలో కొత్త సబ్ స్టేషన్లు - విద్యుత్ శాఖ ఎస్.ఇ. సంపత్ కుమార్



ప్రెస్ మీట్ లో మాట్లాడుతున్న ఎస్ఇ సంపత్

**హిందూపురం మే 31 ప్రభాతవా ర్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు సోలార్ విద్యుత్ ఉత్పత్తి పథకాలను అందుబాటులోకి తీసుకు వచ్చి నందున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ సంపత్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం హిందూపురం డివిజన్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ లకు, బీసీలకు, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో వచ్చేలా నామ మాత్రపు ఖర్చుతో సోలార్ పథకాలను తమ ఇండ్లపై వేసుకోవచ్చని తెలిపారు. వీటి ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్తును గృహ అవసరాలకు వినియోగించుకొని మిగిలినది విద్యుత్ శాఖకు విక్రయించి ఆదాయం పొందవచ్చు అన్నారు. ప్రధానమంత్రి కుసుమ స్కీమ్ కింద పొలాల ప్రాంతంలో నాణ్యమైన విద్యుత్ను ఉత్పత్తి చేసి వినియోగించుకునే అవకాశాన్ని కేంద్రస్వతాలు రాయితీ కింద ఏర్పాటు చేస్తున్నాయని వివరించారు. మరిన్ని వివరాల కోసం ఆయా ప్రాంతాల్లోని విద్యుత్ శాఖ కార్యాలయాల్లో సంప్రదించాలని సూచించారు. ఇదిలా ఉండగా వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా లక్ష్యంగా పనిచేస్తున్నామని.. ఎక్కడన్నా లో వోల్టేజ్ సమస్య ఉంటే వెంటనే తెలపాలని కోరారు. అదనపు ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అవసరమైన చోట్ల కొత్త విద్యుత్ సబ్స్టేషన్ల నిర్మాణం చేస్తామని చెప్పారు. హిందూపురం పట్టణం విద్యుత్ ఆధునీకరణ కోసం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో డిపిఆర్ తయారు చేశామని చెప్పారు. త్వరలోనే అమలు చేస్తామన్నారు. విద్యుత్ శాఖలో ఏడి, ఏఈ, సిబ్బంది పోస్టుల ఖాళీ ల పై ప్రభాతవార్త ప్రతినిధి ప్రశ్నించగా దాదాపు 50 శాతం ఖాళీలు ఉన్నాయని సంపత్ కుమార్ వివరించారు. దీనివల్లే నాణ్యమైన సేవలు అందించడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం విద్యుత్ శాఖ ఉద్యోగుల నిర్వహణలో ఉన్న సబ్ స్టేషన్ లను ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగించే ఆలోచన ఏది లేదని ఓ ప్రశ్నకు సమాధానం చెప్పారు.

# మార్కెట్ యార్డు అభివృద్దే లక్ష్యంగా పనిచేద్దాం

-ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

- రైతులకు బాసటగా నిలిచి మార్కెట్ యార్డ్ పాలకవర్గం పనిచేయాలి - అట్టహాసంగా నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం





మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ బహిరంగ సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు, చైర్మన్ బోయ లక్ష్మిదేవి



మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న బోయ లక్ష్మిదేవి





ఎమ్మెల్యేను సత్కరిస్తున్న నూతన చైర్మన్, ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన టిడిపి నాయకులు కార్యకర్తలు

**కళ్యాణదుర్గం, మే 31 ప్రభాతవార్త :**

కళ్యాణదుర్గం వ్యవసాయ మార్కెట్ యార్డును అభివృద్ధి చేసి రైతు ప్రయోజనాలను నెరవేర్చే దిశగా నూతన పాలకవర్గం కృషి చేయాలని, అందుకు అవసరమైన ప్రోత్సాహాన్ని అందిస్తామని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. శనివారం స్థానిక మార్కెట్ యార్డు ఆవులలో అట్టహాసంగా ఏర్పాటుచేసిన నూతన కమిటీ ప్రమాణస్వీకా రోత్సవంలో ముఖ్య అతిథిగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సురేంద్రబాబు పాల్గొని ప్రసంగిస్తూ మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కీ"శే" గోళ్ళ బాదన్న తెలుగుదేశం పార్టీకి, మార్కెట్ యార్డు అభివృద్ధికి విశేష కృషి చేశారని, నేడు అదే కుటుంబం నుంచి ఆయన కోడలు లక్ష్మీదేవి రమేష్ కు యార్డు చైర్మన్ గా అవకాశం కల్పించామని, మామ బాటలోనే యార్డు అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. కళ్యాణదుర్గం మార్కెట్ యార్డును అభివృద్ధి చేయాలని, అందుకోసం ఇక్కడ వ్యాపారాలు జరిగేందుకు అవసరమైన వసతులు కల్పించాలన్నారు. రైతుల కోసం ఉండేందుకు విశ్రాంతి గదులు, మంచి నీరు, పంట నిలువ చేసుకునేందుకు గోడౌన్లు, కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చేయాలని, కమిటీ సభ్యులు కలసి రైతులకు సౌకర్యాలు కల్పించి వ్యాపారాలు బాగా జరిగేలా చూడాలన్నారు. వ్యవసాయంలో భాగమైన పశుపోషణలో కూడా మార్కెట్ యార్డ్ పాలకవర్గం కృషి చేయాలని గొర్రెలు, మేకలు, పశుపోషణ తదితర అంశాలపై పెద్ద వహించాలని, రైతులకు ఆదాయం ఆడించేలా యార్డ్ కార్యకర్తలను నిర్వహించాలని సూచించారు. అనంతరం మార్కెట్ కమిటీ కార్యదర్శి మార్కెట్ యార్డు చైర్మన్ గా గోళ్ళ లక్ష్మీదేవి, వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం మార్కెట్ యార్డు డైరెక్టర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గం ముఖ్య అతిథి ఎమ్మెల్యే సురేంద్రబాబును గజమాలలతో శాలువలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. నూతన పాలకవర్గంతో కలిసి ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారోత్సవ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా విశేషంగా తరలివచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తల కోసం ఏర్పాటుచేసిన బోజనశాలలో ఎమ్మెల్యే సురేంద్రబాబు స్వయంగా వడ్డిస్తూ, అందరిని ఎంతో అభిమానంగా పలకరించి ఆకట్టుకున్నారు.


యోగాతో మానసిక ఒత్తిడులను అధిగమించి ప్రశాంతతను పెంపొందించుకోవచ్చు : కమిషనర్ బాలస్వామి

విలువలతో కూడిన విద్య పిల్లల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుంది : అనంత జిల్లా ఎస్పి జగదీష్

సామాజిక చైతన్యంతోనే సమాజంలో మార్పు : సత్యసాయి జిల్లా ఎస్పి వి.రత్న 4 >>


# భారీ వర్షాలను ఎదుర్కోడానికి సన్నద్ధంగా ఉండాలి

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**శ్రీసత్యసాయి జిల్లా వైద్యము మే,31 ప్రభాతవార్త**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని కోర్టు హాల్ నందు ప్రస్తుత వర్షాకాలంలో వచ్చే మూడు నెలలపాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, దీనిని ఎదుర్కొనడానికి యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూనీటి పారుదల శాఖ జిల్లాలో వర్షాల కారణంగా చెరువులకు, కాలువలకు ఎక్కడా గండి పడకుండా చూడాలని, దీనికోసం ముందుగానే వాటిని పరిశీలించి నివేదిక తయారు చేయాలని కలెక్టర్ చెప్పారు. మండల స్థాయిలో ఎంపిడిఓ, తాహసీల్దార్, నీటిపారుదలశాఖ ఏఈలు కమిటీగా ఏర్పాటై, క్షేత్రస్థాయి పరిస్థితులను స్వయంగా పరిశీలించి నివేదిక ఇవ్వాలని సూచించారు. గండి పడే అవకాశం ఉన్నచోట తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పంచాయితీ శాఖ గ్రామాల్లో ప్రతిరోజూ పారిశుధ్య పనులను నిర్వహించాలని, దోమలు విజృంభించకుండా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా ఈ సీజన్‌లో మలేరియా, డెంగీ, విష జ్వరాలు విజృంభించే అవకాశం ఉందని, దానిపై దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై పంచాయితీ కారర్యదర్శులు, ఈఓపిఆర్డిలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో మడకశిర, రొల్ల ప్రాంతాలలో వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వ్యాధులు విజృంభించకుండా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. అన్ని రకాల మందులను ముందుగానే సిద్దంగా ఉంచాలన్నారు. అవసరమైతే వైద్య శిబిరాలను నిర్వహిచేందుకు సైతం సిద్దం కావాలన్నారు. నిరంతరం వైద్య పరీక్షలను నిర్వహించాలని, ఆశా, ఏఎన్ఎంలు ప్రతిరోజూ గ్రామాల్లోకి వెళ్లి ప్రజల ఆరోగ్యపరిస్థితిపై వాకబు చేయాలని ఆదేశించారు. వర్షాకాలంలో త్రాగునీరు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ఎక్కడా నీటి కొరత తలెత్తకూడదని స్పష్టం చేశారు. ప్రతిరోజూ క్లోరినేషన్ చేయాలని, ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. చేతి బావులవద్ద పరిసరాలు పరిశుభ్రంగా ఉండేటట్టు చూడాలన్నారు. త్రాగునీటి పథకాల దగ్గర నీరు కలుషితం కాకుండా చూడాలన్నారు. రెవెన్యూ శాఖ వర్షాలవల్ల ప్రమాదాలు జరగకుండా సిద్దంగా ఉండటంలో రెవెన్యూ శాఖది కీలక పాత్ర అని అన్నారు. పిడుగుల బారిన పడకుండా ప్రజలను చైతన్యవంతులను చేయాలని చెప్పారు. దీనికోసం విస్తృత ప్రచారం చేయాలన్నారు. మండల, డివిజన్, జిల్లాస్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జూన్ మూడో తేదీన విపత్తుల నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, డిపిఓ సమత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఫిరోజ్ బేగం ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సొంత నిధులతో దివ్యాంగునికి పింఛన్ పంపిణీ

- ఒక్కరోజు ముందే ఎన్టీఆర్ సామాజిక భద్రత పించన్లు పంపిణీ - లిక్కర్ స్కామ్ సొమ్ముతో బంగారం కొన్న జగన్



దివ్యాంగునికి పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం, మే 31 ప్రభాతవార్త :**

కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని కుందుర్పి మండలం ఎర్రగుంట గ్రామంలో ఎన్టీఆర్ సామాజిక భద్రత పించన్లు 1వ తారీకు ఆదివారం కావడంతో ఒక్క రోజు ముందుగా మే 31వ తేదీననే ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పంపిణీచేశారు. ఆర్డీవో ,మండల అధికారులు, సచివాలయం ఉద్యోగులు స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. గత ప్రభుత్వంలో టిడిపి ముద్ర వేసి తొలగించిన వికలాంగ పింఛన్ దారుడికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సొంత నిధులనుండి ఒక నెల పింఛన్ రూ. 10వేలు అందజేశారు. పింఛన్ వచ్చేంత వరకు ప్రతి నెల 10 వేలు రూపాయలు సొంత నిధులతో తను అందించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. త్వరగా పింఛన్ వచ్చేలా చూడాలని ఆర్డీవో వసంత బాబుకు ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ వైసీపీ నాయకులు ఉనికి కోసం ప్రజలను మభ్యపెట్టేందుకు ఆర్డీటీ ఎఫ్ సి ఆర్ ఏ పేరుతో వైసీపీ జెండాలతో బైక్ ర్యాలీలు, పాదయాత్రలు చేస్తే ఏమి ఉపయోగం ఉండదని,. వైసీపీ జెండాలు లేకుండా ఢిల్లీ వీధుల్లో తిరగాలని వైసీపీ నాయకులకు హితవు పలికారు. భారీ లిక్కర్ స్కామ్ చేసి జగన్ బంగారాన్ని కొన్నాడని ఎమ్మెల్యే ఆరోపించారు. ఆర్థిక నేరస్తుడు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని ఖచ్చితంగా జైలుకు పంపుతామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కీలక వ్యాఖ్యలు చేశారు.

# మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పాలబండ్ల ముత్యాలమ్మ

## ఎమ్మెల్యేకు సత్కారం



ఎమ్మెల్యేని సత్కరిస్తున్న ముత్యాలమ్మ

బ్రహ్మసముద్రం మే 31 ప్రభాతవార్త

కళ్యాణదుర్గంలోని మార్కెట్ యార్డ్ డైరెక్టర్గా పాలబండ్ల ముత్యాలమ్మ శనివారం ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబును బ్రహ్మసముద్రం మండల టీడీపీ నాయకులు పాలబండ్ల సురేంద్ర, ముత్యాలమ్మ దంపతులు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. మార్కెట్ యార్డు డైరెక్టర్గా అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు మార్కెట్ యార్డు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

# పేకాట రాయుళ్లు అరెస్ట్

డి. హిరేహాళ్, మే 31 (ప్రభాతవార్త)

పేకాటరాయులను అరెస్టు చేసి వారి వద్ద నుండి నగదు, పేకముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం డి.హిరేహాళ్ మండల పరిధిలోని హెచ్.సిద్దాపురం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు అందిన సమాచారం మేరకు ఐదు మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ చెప్పారు. అదుపులోకి తీసుకొన్న నిందితుల నుండి రూ. 5,400లు నగదు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకొని నిందితుల పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ ఐ సూచించారు. పేకాట రాయుళ్ల అందరూ సిద్దాపురం గ్రామానికి చెందిన వారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో తమ సిబ్బంది రామాంజనేయులు, మల్లికార్జున, బొమ్మలింగ పాల్గొన్నారని ఎస్ఐ చెప్పారు.

# వేరు శనగ విత్తనం కోసం రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోండి

బ్రహ్మసముద్రం మే 31 ప్రభాతవార్త

ఖరీఫ్ 2025 సంవత్సరమునకు సంబంధించి వేరుశనగ విత్తన పంపిణీ కోసం రైతు సేవ కేంద్రం లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని సరిత తెలిపారు.6 రకం పూర్తి ధర క్వింటం 9300 కాగా సబ్సిడీ 40 శాతం ప్రభుత్వం రాయితీ అనగా రూ 3720 పోగా 5580 రైతు చెల్లించాలని తెలిపారు,విస్తీర్ణం ను బట్టి అర ఎకరమునకు 30 కేజీల ఒకటి,ఒక ఎకరం విస్తీర్ణం ఉంటే 30 కేజీల సంచులు రెండు, ఎకరా విస్తీర్ణంపైన కంటే 3సంచులు ఇవ్వాలని ప్రభుత్వం ఇవ్వాలని నిర్ణయించిందని తెలిపారు.30 కేజీల సంచి ధర రూ 1674/,రెండు సంచుల ధర 3348/మూడు సంచుల ధర రూ 5022/, నిర్ణయించడం జరిగినది అన్నారు,కావున రిజిస్ట్రేషన్ సమయంలో రైతు ఆధార్, పొలం పాసు పుస్తకం మొబైల్ తీసుకొని రైతుసేవ కేంద్రంలో తమ పేర్లను.నమోదు చేసుకోవాలని కోరారు, మండలానికి కె6 రకం 2800 క్వింటాల్, 100క్వింటాల్ లేపాక్షి రకం కేటాయించడం జరిగింది.

# ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వంలో పెద్ద పీట...



లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్ మే 31 ప్రభాతవార్త,

నిరుపేద కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం నిరుపేద వారికి పెద్ద పీఠం వేస్తుందని మడకశిర నియోజకవర్గం అభివృద్ధిలో పోటీ పడడమే మాలక్ష్యం ఎమ్మెల్యే రాజు, మాజీఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు తెలిపారు, శనివారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు, పట్టణం లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో 15 మందికి లబ్ధిదారులకు 9.68 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు లబ్ధిదారులకు ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు మాట్లాడుతూ :పేదల ఆరోగ్యం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అందుకోసం అధునాతన పరికరాలు సమకూర్చడం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమను ఆర్థికంగా ఆదుకున్నందుకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఆదాయంతోనే అభివృద్ధికి ఖర్చుపెట్టాలి...!

## కాంట్రాక్టర్లకు జనరల్ ఫండ్ నుండి బిల్లులు చేయరాదు...!

## పలువురు కౌన్సిలర్లు డిమాండ్...!

ధర్మవరం, మే31(ప్రభాతవార్త)



మున్సిపల్ ఆదాయంతోనే అభివృద్ధికి ఖర్చుచేయాలని, కాంట్రాక్టర్లకు జనరల్ ఫండ్ నుండి బిల్లులు చేయరాదని పలువురు కౌన్సిలర్లు



సమస్యలను కమిషనర్ దృష్టికి తెచ్చిన కౌన్సిలర్లు

మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ ను డిమాండ్ చేశారు. స్థానిక కౌన్సిల్ సమావేశపు భవనం లో శనివారం చైర్పర్సన్ కాచర్లలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయి, గజ్జల శివ, గోరకాటి పురుషోత్తంరెడ్డిలు మాట్లాడుతూ... మున్సిపల్ స్థలాలకు కంచె, స్తంభాలు నాటిన వివరాలు తెలపాలన్నారు. నాలుగురోజుల్లో సమాచారం అందిస్తామని కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు.మున్సిపాలిటీకి సంబంధించి మార్కెట్లో ఇంతవరకు రూ.90లక్షలు బకాయి ఉందని ఎం దుకు వసూలు చేయలేదని ప్రశ్నించారు. గతంలో మార్కెట్ దగ్గరకు మాత్రమే కాయగూరలు, చేపలు మాత్రమే కొనుగోలు చేయాలని తీర్మానం చేయడం జరిగిం దన్నారు.కానీ ఇప్పుడు కాయగూరల మార్కెట్కు అవతల మార్కెట్లో ఉన్న షాపులవారికి ఆదాయం లేకుండా పోతోందని బాధుగ కట్టలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. కావున వెంటనే తోపుడుబండ్లను, బయట గల షాపులను వ్యాపారం నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. వార్డుల్లో కుక్కల బెడద తీవ్రంగా ఉందని వారికి ఆదాయం లేకుండా పోతోందని బాధుగ కట్టలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. కావున వెంటనే తోపుడుబండ్లను, బయట గల షాపులను వ్యాపారం నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. వార్డుల్లో కుక్కల బెడద తీవ్రంగా ఉందని వాటి నియంత్రణకు చర్యలుతీసుకోవాలన్నారు.పలు సమస్యలను కమిషనరకు కౌన్సిలర్లు విన్నవించారు. కమిషనర్ స్పందిస్తూ సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వైస్ చైర్ పర్సన్ షంషాద్బేగం, ఈఈ సాలు కృష్ణ, డీఈ కళావతి, కృష్ణారావు, టీపీఆర్ఓ విజయ్ భాస్కర్, టీపీఓ అలివేలమ్మ, ఆర్వో ఆరిఫ్ పాల్గొన్నారు.

# పేట ఆలయంలో ప్రత్యేక పూజలు



హిందూపురం మే 31 ప్రభాతవార్త

హిందూపురం పట్టణంలోని ప్రసిద్ధి చెందిన శ్రీ పేట వెంకటరమణ స్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని మామిడిపండ్లతో విశేషంగా అలంకరించారు. తొలుత స్వామివారికి వివిధ అభిషేకాలు పుష్పాలంకరణ అనంతరం మామిడి పండ్లతో అలంకరించి ప్రాకార ఉత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## ఒకరోజు ముందే పెన్షన్లు పంపిణీ



పెన్షన్ పంపిణీ చేస్తున్న నాయకులు

హిందూపురం టౌన్ మే 31 ప్రభాతవార్త

రాష్ట్రంలో పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్ అన్నారు. ఒకటో తేదీ ఆదివారం కావడంతో శనివారం ఒకరోజు ముందుగానే పట్టణంలోని 32 వ వార్డులో లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్ తో పాటు ఎమ్మెల్యే బాలకృష్ణ పి,ఏలు వీరయ్య, శ్రీనివాసరావు, బాలాజీ, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ బాలకృష్ణ సిఏలు కలిసి వార్డులో పర్యటించారు ఈ సందర్భంగా వార్డులో రోడ్లు కాలువలు శానిటేషన్ వీధిలైట్లు నీటి సమస్య గురించి ప్రజలు తెలిపిన సమస్యలను విన్నారు. వార్డులో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పొగాకుతో ప్రాణాంతక వ్యాధులు




ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు సిబ్బంది

హిందూపురం టౌన్ మే 31 ప్రభాతవార్త

పొగాకుతో ప్రాణాంతక రాజులు సంభవిస్తాయని హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి దంత వైద్యుడు, ఇండియన్ డెంటల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ భూపాలం విజయబాబు అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం హిందూపురం పట్టణంలో ప్రభుత్వ వైద్యులు, ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ కూడలి వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఏటా పొగాకు వాడడం వలన 7 మిలియన్లకు పైగా మరణాలు సంభవిస్తున్నాయని అన్నారు పొగాకు వాడడం అంటే మరణానికి దగ్గరవడమే అని సూచించారు. పొగాకు వాడడం వలన గుండె ఊపిరితుల సమస్యలు క్యాన్సర్ శ్వాసకోశ సమస్యలు తదితర వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందని ముఖ్యంగా నేటితరం యువత పొగాకు దూరంగా ఉండాలని వైద్యులు సూచించారు ఈ కార్యక్రమంలో వైద్యులు సురేఖ దేవి, జ క్కా నరేంద్ర, మోహన్ బాబు, అపర్ణ రమ్య భరత్ శ్రీనివాసు సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు కలిసికట్టుగా అరికడదాం



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ

డి. హిరేహాళ్, మే 31, ( ప్రభాతవార్త)

బాల్యవివాహాలను అరికట్టేందుకు అందరం ఐకమత్యంతో కలిసికట్టుగా నడుం బిగిద్దామని ఎస్ ఐ గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం డి. హిరేహాళ్ మండలం ఓబులాపురం గ్రామంలోని అంబేద్కర్ కాలనీ నందు సివిల్ రైట్స్ డే సందర్భంగా ఎస్ ఐ తహసిల్దార్ మునివేలు తో కలిసి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్యవివాహాలు అరికట్టడానికి గ్రామ ప్రజలు సహకరించాలని, చైల్డ్ లైన్ సిబ్బందికి సమాచారం అందజేయాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని వారు తెలియజేశారు. సైబర్ క్రైమ్, పోక్సో చట్టాల పట్ల అవగాహన కల్పించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నివాసాల ఇళ్ళ సమీపంలో వృథా నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు పాటించాలని అధికారులు జాగ్రత్తలు తెలిపారు. ఈ సమావేశంలో వీఆర్వో బాలాజీనాయక్, మాజీ సర్పంచ్ వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ

బెలుగుప్ప, మే 31 ప్రభాతవార్త



ఇంటింటికీ పంపిణీ చేస్తున్న జిల్లా కార్యదర్శి మల్లికార్జున

మండల కేంద్రంలో శనివారం తెలుగుదేశం జిల్లా కార్యదర్శి మల్లికార్జున, అనిల్కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 31వ తేదిలో పంపిణీ చేయడం ఈ ప్రభుత్వం సూపర్ సిక్స్లో భాగంగా ఉందని, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ అందజేస్తామని తెలిపారు.

# షాపుల తొలగింపు అడ్డుకున్న దుకాణదారులు




దుకాణాదారులతో చర్చిస్తున్న పోలీస్, మున్సిపల్ అధికారులు

హిందూపురం మే 31 ప్రభాతవార్త

పట్టణంలోని నానెప్ప నగర్ లో షిరిడి సాయిబాబా ఆలయ ఆర్చి ప్రాంతంలో లేపాక్షి కి వెళ్లే రోడ్డు పక్కన చిన్న దుకాణాలను తొలగించేందుకు వెళ్లిన మున్సిపల్ అధికారులను వాటి నిర్వాహకులు అడ్డుకున్నారు. 100 అడుగుల రోడ్డు విస్తరణ కోసం శనివారం మున్సిపల్ సిబ్బంది కొలతలు వేశారు. దాని పరిధిలో వచ్చే వాటిని తొలగించేందుకు జెసిబి వాహనాన్ని తీసుకెళ్లగా ఒక్కసారిగా దుకాణదారులందరూ ఏకమై వారితో వాగ్వాదానికి దిగారు. లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్ తదితరులు మద్దతుగా నిలిచారు. ఘర్షణ వాతావరణం నెలకొనడంతో వన్టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు అక్కడికి చేరుకుని మున్సిపల్ అధికారులతో చర్చించారు. నోటీసులు ఇవ్వకుండా షాపులను తొలగించేందుకువచ్చారని వారు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఈస్థలమంతా దేవాదాయశాఖ పరిధిలోకి వస్తుందని చెప్పారు. సోమవారం మున్సిపల్, దేవాదాయశాఖ వారు చర్చించి నిర్ణయం తీసుకోవాలని సిఐ సూచించారు. దీంతో మున్సిపల్ సిబ్బంది వెను దిరిగారు.

# పొగాకు, గంజాయి ఆరోగ్యానికి హానికరం

## టీ సర్కిల్లో అవగాహన కార్యక్రమం

కళ్యాణదుర్గం, మే 31 ప్రభాతవార్త :



పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా టీ సర్కిల్లో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పొగాకు, గంజాయి, తాంబాకు లాంటి వాటికి యువతరం బానిసలు కాకూడదని, పొగాకు అలవాటు పడితే ఊపిరితిత్తులు బలహీనమై ఆరోగ్యంగా బలహీనపడతారని సాంఘిక సంక్షేమాధికారి నాగరాజు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం టీ కూడలిలో పొగాకువ్యతిరేక ప్లేకార్డులు చేతబట్టి ప్రజలకు యువతకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ పొగాకు గంజాయి డ్రగ్స్ లాంటి మత్తుపదార్థాలకు అలవాటుపడకుండా విద్యార్థిదశలోని విద్యార్థులకు అవగాహన కల్పించాలని, ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా బాధ్యతవహించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మన్న, నాగేష్, ఎమ్మెస్ నరసింహులు, జి ఆర్ మహేష్ పాల్గొన్నారు.

# యోగాసనాలు చేసిన మహిళలు, యువకులు



యోగాసనాలు చేస్తున్న మహిళలు, యువకులు

బెలుగుప్ప, మే 31 ప్రభాతవార్త



మండల పరిధిలో తగ్గపర్తి గ్రామంలో శనివారం పంచాయితీ కార్యదర్శి వర్లశంకర్ ఆధ్వర్యంలో రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర మాసం మే 11 నుంచి జూన్ 21 వరకు సంపూర్ణ ఆరోగ్యం కొరకు అందరి చేత యోగాసనాలు చేసి దాని విశిష్టతపై అందరికి చేరేలా కృషి చేయాలని అధికారి తెలిపారు. ఆరోగ్యం సంపూర్ణంగా ఉంటుందని, ప్రతిరోజు ఉదయం 8 నుంచి చేయాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు మౌనిక, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు వెంకటనాయుడు, దామోదర్, సోము, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పౌరహక్కుల పై అవగాహన కార్యక్రమం

గుడిబండ మే 31 ప్రభాతవార్త



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని చిగతుర్పి గ్రామంలో ఏఎస్ఐ రమణ, డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి లు పౌరహక్కుల పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అలాగే చట్టాలను గౌరవించాలని తెలిపారు. గ్రామాలలో ప్రజలు ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా జీవించాలని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకూడదని ఎవరైనా చట్టవ్యతిరేక పనులకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహ్మద్ బిలాల్, విఆర్ఓ రాధామణి, పంచాయతీ కార్యదర్శులు ప్రకాష్, అజయ్ ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం

గుడిబండ మే 31 ప్రభాతవార్త

మండల కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ,నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో అనిల్ కుమార్ కళా బృందం ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఐవి వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల నాటక ప్రదర్శన నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు సౌందర్య,చిదానంద, సిహెచ్ఓ, కృష్ణవేణి, ఎంపిహెచ్ఈఓ ఖాదర్ వలీ, ఎంపిహెచ్ఎస్ఎఫ్. శ్రీ లక్ష్మీ, ఏఎన్ఎమ్ పద్మ, భ్రమరాంబిక, లక్ష్మీరంగమ్మ, ఎల్ టి.జనార్ధన్,జోనల్ సూపర్వైజర్ వెంకట్,లింక్ వర్కర్ సరితమ్మ, గౌరమ్మ, అలాగే కళాకారులు రమేష్,రమ్యశ్రీ,వెంకటేష్,లలిత, జాన్పాల్,అంజి ఆశావర్కర్లు శోభ,భాగ్యలక్ష్మీ మండల ప్రజలు పాల్గొన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# రాజీవ్నగర్ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం



ప్రజలతో మాట్లాడుతున్న తహశీల్దార్ సౌజన్యలక్ష్మి

లేపాక్షి, మే 31 ప్రభాతవార్త

మండలంలోని బిసలమానేపల్లి పంచాయతీలోని రాజీవ్నగర్ కాలనీలో శనివారం తహశీల్దార్ సౌజన్యలక్ష్మి ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ అన్ని కులాలు, మతాలు సమానమేనన్నారు. జాతి, భేదం వుండరాదన్నారు. ఎస్సి, ఎస్టిలను కించపరచరాదని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రమీల, ఏఎస్ఐ సర్ఫుద్దీన్, రెవెన్యూ సిబ్బంది, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఉచిత బాస్కెట్ బాల్ శిక్షణ శిబిరం

## శిక్షణ పొందిన పిల్లలకు మెడల్స్ అందజేత



బాస్కెట్ బాల్ శిక్షణ పూర్తీ చేసుకున్న పిల్లలకు మెడల్స్ అందించిన దృశ్యం

ఉరవకొండ, మే 31 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని స్థానిక ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నెల రోజులపాటు నిర్వహించిన బాస్కెట్ బాల్ ఉచిత శిక్షణ కార్యక్రమం శనివారం ఘనంగా ముగిసింది. శిబిరం ముగింపు కార్యక్రమం సాయంత్రం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా శిక్షకులు మాట్లాడుతూ దాదాపు 80 మంది క్రీడాకారులు శిక్షణ పొందారని తెలిపారు. ఈ సందర్భంగా ఉచిత బాస్కెట్ బాల్ శిక్షణ నిర్వహించడానికి సహకరించిన సీనియర్ క్రీడాకారులకు పీడీలు మారుతి, నాగరాజు, కృష్ణ మణి, సిరాజ్ అభినందించారు. క్యాంపుకు స్పాన్సర్ చేసిన రాజేష్, దావూద్, రఫీలకు మేమేంటోలతో జ్ఞాపికను ఇచ్చి సత్కరించారు. నెల రోజుల పాటు బాస్కెట్ బాల్ క్యాంపుకు వచ్చిన క్రీడాకారులకు మెడల్స్ అందించారు.

# అంకితభావంతోనే గుర్తింపు



పదవీ విరమణ పొందిన వారిని సన్మానిస్తున్న దృశ్యం

సత్య సాయి జిల్లా వైద్యం మే 31 ప్రభాతవార్త:

అంకిత భావంతో విధులు నిర్వహించిన ఉద్యోగులకే గుర్తింపు లభిస్తుందని వక్తలు తెలిపారు. జిల్లా సమాచార శాఖ కార్యాలయం వద్ద శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, 34 సంవత్సరాలపాటు సేవలందించిన ఉద్యోగుల పదవీ విరమణ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, పాత్రికేయులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాధికారి వేలాయుధం మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారంలో సమాచార శాఖ కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. సీనియర్ సహాయకుడు రవి ప్రకాష్ రెడ్డి, జూనియర్ సహాయకుడు జింకల రామన్న సేవలను ప్రశంసించారు. నిజాయితీగా పని చేసిన ఉద్యోగుల భవిష్యత్తు సుఖసంతోషాలతో నిండి ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం వీరికి శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేశారు. ఈ వేడుకలో పలువురు అధికారులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

# 2వ తేదీ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలల పునః ప్రారంభం

## -మొదటి రోజు నుండే విద్యార్థులకు మధ్యాన్న భోజనం సౌకర్యం

## -ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ఎన్.మమత

ఉరవకొండ, మే 31 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ఎన్.మమత

వేసవి సెలవుల అనంతరం 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి జూన్ 2వ తేదీ సోమవారం నుండి ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు జూనియర్ కళాశాలలు పునః ప్రారంభం అవుతాయని ఉరవకొండ ప్రభుత్వ జూనియర్, బాలికల జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ఎన్.మమత తెలిపారు. శనివారం ఆమె స్థానిక విలేఖరులతో మాట్లాడారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరానికి సంబంధించి పాఠ్యపుస్తకాలను ప్రభుత్వం ఏప్రిల్ నెలలోనే పంపగా వాటిని అప్పుడే విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మిగతా వారికి కూడా త్వరలోనే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం మొదటి రోజు నుండే కళాశాలల్లో మధ్యాన్న భోజన పథకం అమలవుతుందన్నారు. సంక్షేమ వసతి గృహాలన్నీ సోమవారం నుండే ప్రారంభం అవుతాయని విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి మొదటి రోజు నుంచే కళాశాలకు రావాలన్నారు. ప్రస్తుతం మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఇంటర్ అడ్మిషన్లు జరుగుతున్నాయని విద్యార్థులను వారి తల్లిదండ్రులు ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలల్లో కాకుండా అన్ని సౌకర్యాలు, అంకిత భావం కల్గిన ఉపాధ్యాయులున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేర్చాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువుపట్ల శ్రద్ధ వహించాలని కళాశాలను సందర్శించి పిల్లలను చేర్పించాలన్నారు. ఇక్కడ జూనియర్ కళాశాలలో 5 వృత్తి విద్యా కోర్సులు అందుబాటులో ఉన్నాయని విద్యార్థులకు ఇవి చాలా ఉపయోగకరమని ప్రిన్సిపాల్ ఎన్.మమత వివరించారు.

## అత్యాచార నిందితుడిని కఠినంగా శిక్షించాలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆహుడా చైర్మన్ టి సి వరుణ్

**అనంతపురం వైద్యం, మే 31, ప్రభాతవార్త**

మూడేళ్ల చిన్నారిపై అత్యాచారయత్నం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీ.సి.వరుణ్ అన్నారు. వైయస్సార్ కడప జిల్లాలో జరిగిన ఘటన యావత్ సమాజం తలదించుకునే లాగా ఉందన్నారు. ఈ సంఘటనను జనసేన పార్టీ తరపున తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఫోక్సో చట్టాన్ని మరింత కఠిన తరం చేసి మైనర్ పై జరుగుతున్న ఆకృత్యాలను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. పాఠశాల స్థాయి నుంచే బాలికలకు గుడ్ టచ్, బాడ్ టచ్ పై అవగాహన పెంపొందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శృంగేరిలో ఎంపీ అంబికా లక్ష్మినారాయణ



కుటుంబ సభ్యులతో ఎంపి అంబికా లక్ష్మినారాయణ

**అనంతపురం, మే 31 ప్రభాతవార్తబ్యూరో**

అనంతపురం లోక్‌సభ సభ్యుడు అంబిక లక్ష్మినారాయణ శనివారం తమ కుటుంబ సభ్యులతో కలిసి కర్ణాటకలోని శృంగేరి శారదా పీఠాన్ని దర్శించు కున్నారు. కుటుంబసభ్యులతో కలిసి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.

## దివ్యాంగులను కించ పరిచే వారిని కఠినంగా శిక్షించాలి

- ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి నేతలు



ఎస్ఐకి ఫిర్యాదు చేస్తున్న దివ్యాంగులు

**అనంతపురం న్యూటౌన్, మే 31 ప్రభాతవార్త**

దివ్యాంగులను కించ పరిచే వారిని కఠినంగా శిక్షించాలని ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి నేతలు పేర్కొన్నారు. శనివారం ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అనంతపురం రూరల్ మండలం ఉప్పర పల్లి పంచాయతీలోని సంతు గురు రవిదాస్ కాలనీలోని దివ్యాంగులపై జరుగు తున్న దాడులకు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఇటుకలపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ విజయ్ కుమార్‌ని కలిసి ఫిర్యాదు చేసినట్లు ఆ సంఘం నేతలు తెలిపారు. ఈ కాలనీలో దివ్యాంగుల లీడర్ హరినాథ్ రెడ్డిపైన ఇదే కాలనీ నివాసురాలైన ఉషా రాణి, వారి అనుచరవర్గం పదేపదే వికలాంగత్వం పేరుతో దూషిస్తూ ఇబ్బంది పెట్టుతున్నారు. ఇది గత నాలుగు నెలలుగా జరుగుతోంది, ఇంతకుమునుపే సీఐ హేమంత్‌కి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆ సంఘం నేతలు తెలిపారు. బాధితులకు న్యాయం చేయని పక్షంలో మే 27న ఎస్పీ సమక్షంలో పిటిషన్ అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి, రాష్ట్ర న్యాయ సలహాదారుడు జెన్నే ఆనంద్, జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, జిల్లా కార్యదర్శి రాజేష్, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి, పెద్ద ఎత్తున దివ్యాంగులు పాల్గొన్నారు.

## చైతన్యంతోనే దూమపాన నిషేధం సాధ్యం

**అనంతపురం న్యూటౌన్, మే 31 ప్రభాతవార్త**




ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

ప్రజల్లో చైతన్యం వస్తేనే దూమపానం నిషేధం సాధ్యమని యస్వీ డిగ్రీ, పిజి కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ తెలిపారు. స్థానిక యస్వీ డిగ్రీ, పిజి కళాశాలలో శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేఖ దినోత్సవం కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రజలకు ధూమపానం వల్ల కలిగే దుష్పరిణామాలను తెలియజేయడం, ధూమపానం మానేందుకు ప్రోత్సహించడమే అన్నారు. డబ్ల్యుహెచ్ఓ గణాంకాల ప్రకారం ప్రతి సంవత్సరం ధూమపానంతో 8 మిలియన్ల మందికి పైగా మరణిస్తున్నారు. ఇందులో 1.3 మిలియన్ల మంది పాసివ్ స్మోకింగ్ కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అంతేకాకుండా వ్యక్తులు, సమాజం, ప్రభుత్వాలు పొగాకు రహిత ప్రపంచం వైపు అడుగులు వేయాలని తెలిపి అనంతరం ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఎసీ కోఆర్డినేటర్ ఎ.శ్రీనాథ్ జాతీయ సేవ పథకం పిఓ జి.ఆనంద్ బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అధికారులు మారినా

## మారని సమాచార బోర్డు చిరునామా

**కూడేరు, మే 31 ప్రభాతవార్త**




అధికారులు రిటైర్డ్ అయినా మారని బోర్డు

మండలంలోని అన్ని గ్రామాల సచివాలయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం బోర్డులో, గతంలో పనిచేసిన అధికారులు, అప్పటి అధికారుల ఫోన్ నెంబర్లు ఉండడం, అధికారుల నిర్లక్ష్యానికి నిలవుటద్దమని ప్రత్యక్షంగా చెప్పవచ్చు. గతంలో మండల అభివృద్ధి అధికారి డిఎంకే బాషా విధులు నిర్వర్తించారు. అతను రిటైర్డ్ అయి చాలా కాలం అయినా ఆయన పేరు బోర్డులో మారలేదు. జిల్లా అధికారులు చేపట్టిన బదిలీల సందర్భంగా కొంతమంది అధికారులు బదిలీలు అవడం జరిగి నెలలు గడిచినా వారి స్థానంలో కొత్త అధికారులు బాధ్యతలు చేపట్టినా కూడా ఇప్పటివరకు సమాచార చట్టం బోర్డులో అధికారుల పేరు మార్చకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిలువటద్దమని వాటిని చూసిన జిల్లా అధికారులు కూడా ఏమి పట్టనట్టు చూసి చూడనట్టు వెళ్తున్నారని వివిధ ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు వాపోతున్నారు.

## కబడ్డీ పోటీలకు పేరు నమోదు చేసుకోండి

**అనంతపురం న్యూటౌన్, మే 31 ప్రభాతవార్త**

జిల్లాలో మత్తు పదార్థాల వినియోగాన్ని తగ్గించడానికి తీసుకుంటున్న చర్యల్లో భాగంగా నషా ముక్త్ భారత్ అభియాన్ (ఎన్ఎంబిఎ) అవగాహన కార్యక్రమంలో భాగంగా కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు సహాయ సంచాలకులు బి.వినోద్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. జిల్లా క్రీడాసాధికార సంస్థ, ఇండోర్ స్టేడియం, అశోక్‌నగర్‌లో ఉదయం 9:00 గంటలకు ఆసక్తి కలిగిన వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, వివరాలకు 9885306643కు సంప్రదించాలన్నారు.

## నేడు ప్రతిష్టాత్మకంగా సిఏల క్రికెట్ టోర్నీ




పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం కలెక్టరేట్, మే 31 ప్రభాతవార్త**

అనంతపురం చార్టర్డ్ అకౌంటెంట్స్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం క్రికెట్ టోర్నీ జరగనుంది. నగరంలోని ఆర్డీటి స్టేడియం రెండవ మైదానంలో ఉదయం 8 గంటలకు ఈ టోర్నీ ప్రారంభం కానుంది. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై టోర్నీని ప్రారంభించనున్నారు. చార్టర్డ్ అకౌంటెంట్లతో పాటు బ్యాంకర్లు, డాక్టర్ల మధ్య మ్యాచులు జరగనున్నాయి. వల్లభ డెవలప్పర్స్, బౌన్స్ కిడ్స్ క్లబ్ అండ్ గేమ్ జోన్ సహకారంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ టోర్నీలో విన్నర్స్, రన్నర్స్ జట్లకు ఆదివారం సాయంత్రం బహుమతులు ప్రదానం చేయనున్నారు. కాగా టోర్నీకి సంబంధించిన పోస్టర్‌ను నగరంలోని అర్బన్ టిడిపి కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజె నేషనల్ కౌన్సిల్ మెంబర్ గుత్తా ప్రభాకర్‌నాయుడు, టోర్నీ నిర్వాహకులు మధు, సుధీర్‌కుమార్, స్పందేష్ పాల్గొన్నారు.

## పొగాకుతో దుష్ప్రయోజనాలు అనేకం




పొగాకు వ్యతిరేక ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ భ్రమరాంబ దేవి

**అనంతపురం వైద్యం మే 31 ప్రభాతవార్త**

పొగాకు వాడడం వల్ల దుష్ప్రయోజనాలు అనేకం ఉన్నాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ భ్రమరాంబ దేవి అన్నారు శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో పొగాకు వ్యతిరేక ర్యాలీని ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు ఈ ర్యాలీ వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి తెలుగు తల్లి కూడలి వరకు సాగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగాకు వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం ఆయుక్షణం సంభవిస్తుందని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల పరిధిలో దుకాణదారులు ఎలాంటి పొగాకు ఉత్పత్తుల అమ్మకాలు జరపరాదని హెచ్చరించారు. అనంతరం పొగాకు నియంత్రణ కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ నారాయణస్వామి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ధూమపానం వినియోగంలో భారతదేశం రెండవ స్థానంలో ఉంది అలాగే దేశంలో సంభవించే అత్యవసర మరణాలలో ప్రతి వంద మందిలో పదిమంది బాధ్యులుగా ఉన్నారన్నారన్నారు. బహిరంగ ధూమపానము చేసిన మరియు ప్రభుత్వ కార్యాలయాల పరిధిలోని 100 గజాల లోపు ఎవరైనా దుకాణాలలో పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జరిమానారూ:200 విధించడం జరుగుతుందని, పొగాకు ఉత్పత్తులపై ఎటువంటి ప్రచారం నిర్వహించరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి గిరిజ మనోహర్ , మలేరియా అధికారి ఓబులు, డెమో సిబ్బంది త్యాగరాజు, గంగాధర్ , యన్ హెచ్ యం సిబ్బంది కిషోర్ కుమార్ , ఫణి మరియు జిల్లా పొగాకు నియంత్రణ సోషల్ వర్కర్ శ్రీరాములు మరియు ఎన్సీడీ సిబ్బంది జిల్లా ఫ్లో రోసిస్ కన్సల్టెంట్ ఆంజనేయులు,ప్రేమ్,కిషోర్, శశి,మోనిక పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన విశ్వహిందూ పరిషత్

## బజరంగ్ దళ్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు



మాట్లాడుతున్న జాతీయ బజరంగ్ దళ్ కన్వీనర్ నీరజ్ దొనేరియా

**అనంతపురం కల్చరల్, మే 31 ప్రభాతవార్త**

నగరంలోని వడియంపేట వద్ద ఉన్న కేశవరెడ్డి స్కూల్‌లో వారం పాటు నిర్వహిస్తున్న విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. యువతలో దేశభక్తి, సేవా భావన పెంపొందించేందుకు ఈ శిక్షణ శిబిరం విశ్వహిందూ పరిషత్ అనంతపురము జిల్లా అధ్యక్షులు తాళంకి వెంకట రత్నమయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ బజరంగ్ దళ్ కన్వీనర్ నీరజ్ దొనేరియా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. దేశంలోని ప్రతి రాష్ట్రంలో మే నెలలో బజరంగ్ దళ్ శిక్షణ తరగతులు నిర్వహించడం ఎంతో గర్వంగా ఉంది అన్నారు. ఇవి దేశ ధర్మరక్షణ, దేవాలయ రక్షణ, గోరక్షణ, కన్య రక్షణ, హిందూ సంస్కృతిని పరిరక్షించేందుకు యువతలో దేశభక్తి, సేవా, సంస్కారం అనే నాలుగు మూల్యాలపై చైతన్యం కలిగించడమే మా లక్ష్యం," అని పేర్కొన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో విశ్వహిందూ పరిషత్ రెండు రాష్ట్రాల కార్యదర్శి తనికెళ్ల సత్య రవికుమార్, బజరంగదళ్ రెండు రాష్ట్రాల కన్వీనర్ వీర కుమార్ స్వామి, బజరంగదళ్ రాష్ట్ర కన్వీనర్ పోలేపల్లి సందీప్, బజరంగ్దళ్ రాష్ట్ర కో కన్వీనర్ కసాపురం రవి, అనంతపురము జిల్లా కార్యదర్శి విశ్వనాథ రెడ్డి, జిల్లా కన్వీనర్ సురేంద్రబాబు, జిల్లా ఉపాధ్యక్షులు కోనేటి రమణబాబు, కిషోర్, జిల్లా గోరక్ష ప్రముఖ్ గుర్రం సోమశేఖర్ పాల్గొన్నారు.

## కేశమ్మ సేవలు మరువలేనివి.



కేశమ్మతో సంబంధిత శాఖల అధికారులు

**అనంతపురం రూరల్, మే 31 ప్రభాతవార్త**

అటెండర్ గా కేశమ్మ సేవలు మరువలేనివని భూగర్భ జల,జలగన శాఖ ఏడి జయరాం రెడ్డి అన్నారు. శనివారం రాంనగర్ లోని శాఖ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేస్తూ పదవీ విరమణ చేస్తున్న ఆమెకు శాఖఅధికారులు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 33 ఏళ్ల పాటు శాఖలో పనిచేస్తూ సేవలందించింది అన్నారు. కుటుంబ సభ్యుల అందరం పనిచేయడం జరిగిందన్నారు. కుటుంబ సభ్యుల్లో ఒకరైన కేశమ్మ పదవీ విరమణ చేయడం బాధ కలిగిస్తోందన్నారు. ఉద్యోగ జీవితంలో పదవి విరమణ అనేది ఎవరికైనా తప్పదన్నారు. పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో జీవనం సాగించాలన్నారు. అనంతరం శాలువా పూలమాలతో ఆమెను అధికారులు, కుటుంబ సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో ఏ ఎచ్ ఓ మాంజనాథ్, ౘ జ్ఞాపిక, సీనియర్ అసిస్టెంట్ గాయత్రి, ఎచ్ ఓ కడప మధుసూదన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీసు ఉద్యోగం వరం లాంటిది

- జిల్లా ఎస్పి పి.జగదీష్



పదవీవిరమణ పొందిన వారితో ఎస్పి, అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, మే 31 ప్రభాతవార్త**

జిల్లాలో పదవీ విరమణ చేసిన ఇద్దరు ఎస్ఐలతో కలిపి ఏడుగురు పోలీసు అధికారులకు స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పి జగదీష్ చేతుల మీదుగా సన్మానం చేశారు. పదవీ విరమణ చేసిన పోలీసుల సేవలను ఎస్పి గుర్తు చేసుకున్నారు. సుమారు మూడు నుండీ నాలుగు దశాబ్దాలకు పైగా పని చేయడం ప్రశంసనీయం. పోలీసుశాఖలో ఎలాంటి పనిష్మెంట్లు లేకుండా పని చేయడం గొప్ప విషయమన్నారు. పదవి విరమణ పొందిన వారిలో జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ రామాంజినేయులు, ట్రాఫిక్ పోలీసు స్టేషన్ ఎస్ఐ చంద్రశేఖర్, శ్రీధర్‌బాబులతో పాటు ఏఎస్ఐ, యాడికి పోలీసు స్టేషన్, శివశంకర్, ఏఎస్ఐ, అనంతపురం టూటౌన్ పోలీసు స్టేషన్, ఈశ్వర్, ఏఎస్ఐ, కనేకల్లు పోలీసు స్టేషన్, అయూబ్ బాషా, హెడ్ కానిస్టేబుల్, ఒన్ టౌన్, అనంతపురం, వెంకటేశులు, కానిస్టేబుల్, ఒన్ టౌన్ పోలీసు స్టేషన్ అనంతపురం వారిని జిల్లా ఎస్పి ఘనంగా సన్మానించారు. పూల మాలలు వేసి శాలువాలతో సత్కరించి ప్రశంసాపత్రాలు, మెమొంటోలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పి ఇలియాజ్‌బాషా, ఏ.ఆర్ డిఎస్పి నీలకంఠేశ్వరరెడ్డి, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలన అధికారి రవిరాంనాయక్, సిఐలు వెంకటేష్‌నాయక్ , విజయభాస్కర్‌గౌడ్, హరినాథ్, ఆర్ఐలు పవన్‌కుమార్, మధు, బాబు, రాముడు, ఆర్ఎస్ఐలు మగ్బూల్ బాషా, బాబ్జాన్, రమేష్‌నాయక్, పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, గాండ్ల హరినాథ్, సూర్యకుమార్, శ్రీనివాసులనాయుడు, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవికి న్యాయం చేస్తాం: డిఆర్ఓ మాలోల



లక్ష్మీదేవిని వివరాలు అడిగి తెలుసుకుంటున్న అధికారులు

**అనంతపురం రూరల్, మే 31 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం పాములాయిలో స్థలం కొనుగోలు చేసిన ఎం. లక్ష్మీదేవికి ఆమె స్థలమును చూపించి న్యాయం చేస్తామని డిఆర్ఓ మలోల తెలిపారు. పాములాయి గ్రామం లో నివసిస్తున్న ఎం లక్ష్మీదేవి అనే మహిళ పాములాయి గ్రామం లోని సర్వే నెంబర్ 1683 నందు 3 సెంట్స్ స్థలం 2010 సంవత్సరం లో కొనుగోలు చేశామని అప్పటినుంచి ఇప్పటివరకు ఆ స్థలం లోకి పోనివ్వకుండా జగన్నాథం మరియు శివ అనే వీరు అడ్డు పడుతున్నారు అని కలెక్టర్ కార్యాలయంలో స్పందనలో అర్జీ ఇవ్వగా శనివారం పాములాయి గ్రామానికి డిఆర్ఓ మలోల రూరల్ ఆర్ఐ సందీప్ కృష్ణ , పాములాయి గ్రామం కి వెళ్లి అర్జీ దారురాలు లక్ష్మీదేవి ని కలిసి మాట్లాడి వీఆర్ ఓ హనుమంతు ని, సచివాలయం సర్వేయర్ బాబ్ జాన్ ని పిలిపించి స్థలం గురించి ఎంక్వయిరీ చేసి వీళ్ళకి రావాల్సిన స్థలం ఇప్పించండి అని చెప్పి లక్ష్మిదేవి అనే మహిళ కి న్యాయం చేస్తాం అని హామీ ఇవ్వడం ఇచ్చారు.

## డిప్యూటి ఎంపిడిఒలు, కార్యదర్శులకు కౌన్సిలింగ్

**అనంతపురం కలెక్టరేట్, మే 31 ప్రభాతవార్త**



కౌన్సెలింగ్‌లో పాల్గొన్న డిపిఒ నాగరాజునాయుడు

జిల్లా పంచాయతీ కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారి టి.నాగరాజునాయుడు ఆధ్వర్యంలో శనివారం డిప్యూటి ఎంపిడిఓలకు మరియు గ్రేడ్ 1 నుండి గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శులకు బదిలీలకు సంబంధించి ఐదు సంవత్సరాలు పూర్తి కాబడిన వారికి మరియు అర్జీలు సమర్పించుకున్న వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. కౌన్సిలింగ్ పూర్తి చేసిన వివరాలు అన్నీ కూడా తదుపరి ఉత్తర్వులు ఇవ్వడానికి అనుమతులు ఇవ్వాలని జిల్లా జిల్లా కలెక్టర్‌కు తెలియచేశామని పంచాయతీ అధికారి టి.నాగరాజునాయుడు తెలిపారు. ఇందులో భాగంగా ముగ్గురు డిప్యూటి ఎంపిడిఒలకు, 6 మంది గ్రేడ్ 1 కార్యదర్శులు, 11 మంది గ్రేడ్ 3 కార్యదర్శులు, 30 మంది గ్రేడ్ 4 కార్యదర్శులకు కౌన్సిలింగ్ నిర్వహించామని ఆయన తెలిపారు.

## చెట్టు వచన శతకం ఆవిష్కరణ



చెట్టు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

**అనంతపురం వైద్యం మే 31 ప్రభాతవార్త**

అనంతపురం నగరానికి చెందిన ద్వి భాషా కవి జూటూరు షరీఫ్ రచించిన చెట్టు వచన శతకాన్ని మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ చిగిచెర్ల ఓబిరెడ్డిలు సంయుక్తంగా ఆవిష్కరించారు శనివారం జరిగిన ఆవిష్కరణ కార్యక్రమానికి వీరు ముఖ్యఅతిథిగా హాజరై జూటూరు షరీఫ్ రచించిన వచన శతకం సామాన్యులకు సైతం అర్థమయ్యే సరళమైన భాషలో ఉందని అన్నారు అనంతరం జూటూరు షరీఫ్ దంపతులను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు కవులు రచయితలు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ పదోన్నతుల కోసం 3వ రోజు ధర్నా



మాట్లాడుతున్న ఇంగ్లీష్ ఉపాధ్యాయులు

**అనంతపురం న్యూటౌన్, మే 31 ప్రభాతవార్త**

అనంతపురంలోని శారద నగరపాలక బాలికల ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఖాళీలు పెంచాలని వరుసగా 3వ రోజు ధర్నా జరిగింది ఇందులో పాల్గొన్నవారు సూర్యుడు,సురేష్, కృష్ణారెడ్డి, సూర్యనారాయణ, లక్ష్మిదేవి, విజయశ్రీ, గాయత్రి, శివప్రసాద్, లక్ష్మినారాయణ, రంగప్ప, శ్రీనివాసులు, రంగారెడ్డి, ఓబిరెడ్డి, మల్లరాజు, జలాన్ ఖాన్, భాస్కర్, నూరూల్ సాహెబ్, మల్లికార్జున, ఆరుడప్ప, నరసింహులు, శేషగిరి తదితరులు ధర్నాకు మద్దతు ఇచ్చి ప్రసంగించినటువంటి వారు కులశేఖర్ రెడ్డి, శ్రీనివాసులు నాయక్, శ్రీనివాసరెడ్డి, కరణం హరికృష్ణ, బి.కేశవరెడ్డి పెద్దన్న, రఫీ ఉద్దీన్, శివానందరెడ్డి, పెద్దన్న, తిమ్మారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం 2 వేలు నుంచి 3 వేలు పింఛన్ పెంపుకు ఐదేళ్లు పట్టింది

- ఏ నారాయణపురం లో పింఛన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే
- సచివాలయం ఉద్యోగిని బెదిరించిన వ్యక్తి పై చర్యలు తీసుకుంటాం ఎమ్మెల్యే



పెన్షన్ దారులకు పింఛన్ పంపిణీ చేస్తున్న దృశ్యం.

**అనంతపురం రూరల్, మే 31 ప్రభాతవార్త**

గత వైసిపి ప్రభుత్వం లో పెన్షన్దారులకు అందించే పెన్షన్ 2 వేలు నుంచి 3 వేలుకు పెంచడానికి ఐదు సంవత్సరాల కాలం పట్టిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం అనంత రూరల్ మండలం ఏ. నారాయణపురం పంచాయతీలో ని సోమనాథ్ నగర్ లో ఆయన అధికారులు, టిడిపి నాయకులతో కలిసి పింఛన్ దారులకు పింఛన్ల పంపిణీ చేశారు. ప్రతి నెల సచివాలయం సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పింఛన్ల పంపిణీ చేస్తున్నారా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. తమకు నెల నెల క్రమం తప్పకుండా ఇంటి వద్దకే పింఛన్లు పంపిణీ చేస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే 3వేల రూపాయలు ఉన్న పింఛన్ ను 4వేలకు పెంచామన్నారు. పూర్తిగా అనారోగ్యానికి గురైన వారికి 15వేల రూపాయలు పింఛన్ ఇస్తున్నట్టు తెలిపారు. జూన్ ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి దగ్గర నుంచి కిందిస్థాయి కార్యకర్త వరకు నేరుగా ఇంటింటికీ వెళ్లి పింఛన్లు ఇస్తున్నామంటే తెలుగుదేశం ప్రభుత్వ చిత్తశుద్ధి ఏంటో ఒకసారి తెలుసుకోవాలన్నారు. వైసీపీ హయాంలో 2వేలు ఉన్న పింఛన్ ను 3వేలు చేసేందుకు ఐదేళ్లు పట్టిందని కామెంట్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసే 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. 200 అన్న క్యాంటీన్లు మళ్లీ ప్రారంభించామన్నారు. ప్రజల భూములను కాజేసే విధంగా ఉన్న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసినట్లు వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 7లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చి 6లక్షల ఉద్యోగాలు కల్పిస్తున్నారని అన్నారు. 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక వాడలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. కడపలో మహానాడు అత్యంత ఘనంగా జరిగిందని 7 నుంచి 8లక్షల మంది జనం పాల్గొన్నారన్నారు. రెండు రోజుల క్రితం సచివాలయం ఉద్యోగిని స్థానిక టిడిపి నాయకుడు ఫోన్లో దూషించిన సంఘటన మీద ఖచ్చితంగా చర్యలు ఉంటాయన్నారు. ఉద్యోగుల మీద ఎవరైనా దురుసుగా వ్యవహరిస్తే ఉపేక్షించేది ఉండదన్నారు. ఏ పార్టీ అయినా చర్యలు ఉంటాయన్నారు. ఈ విషయంలో చట్టం తన పని తాను చేసుకెళ్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ తహసీల్దార్ హరికుమార్, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది పాలనలో ఓటు వేసిన ప్రజలకు వెన్నుపోటు

- వెన్నుపోటు దినం పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు
- శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్



వెన్నుపోటు దినం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున అనంత, సాకే శైలజానాథ్

**బుక్కరాయసముద్రం మే 31 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏడాది కాలంలో ఒకటి కూడ అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడిచిందని వైకాపా జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి,శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ అన్నారు.శనివారం శింగనమల నియోజకవర్గం వైస్సార్సీపీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.జూన్ 4న పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన వెన్నుపోటు దినం కార్యాక్రమం పోస్టర్‌ను పార్టీ నాయకులతో కలసి బుక్కరాయసముద్రం మండలం దయ్యాలకుంటపల్లి గ్రామంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అనంతవెంకటరామిరెడ్డి మాట్లడుతూ సూపర్‌సిక్స్ వాగ్దానాలు ప్రజలకు అందిస్తామని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతున్నారు.వాగ్దానాలు అమలు పరచడంలేదు,రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందన్నారు.వైయస్సార్సీపీ కార్యకర్తల పైన నాయకుల పైన దాడులు,కేసులు హత్యలు జరుగుతున్నాయన్నారు.రాష్ట్రంలో అదికారాన్ని అడ్డంపెట్టుకొని ప్రజలను పీడిస్తున్నారు.అధికారంలోకి రావడానికి ఇచ్చిన మోసపూరిత హామీలను వెంటనే ప్రజలకు ఇచ్చి హామీలను అమలు పరచాలని కూటమి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకరావడానికి వెన్నుపోటు దినంగా జూన్ 4వ తేది వైఎస్ఆర్సిపి పిలుపునిచ్చిందన్నారు.అనంతరం సాకే శైలజనాథ్ మాట్లడుతూ రాష్ట్రంలో వెన్నుపోటు రాజకీయాలకు ఆధ్యుడు మాస్టర్,డిగ్రీ ఉన్నవారు చంద్రబాబునాయుడు అని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తిరుపతిలో మరోసారి ప్రజలను మోసం చేయడానికి శాసనాల పేరుతో వాగ్దానాలు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు.నార్పల మండలంలో జూన్ 4వ తేదిన వైఎస్ఆర్సిపి పార్టీ ప్రజల పక్షాన చేపట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని 6 మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పదవీ విరమణ మహోత్సవం



పదవీవిరమణ పొందిన వారిని సన్మానించిన దృశ్యం

**అనంతపురం కలెక్టరేట్, మే 31 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో శనివారం సాయంత్రం పదవీ విరమణ ఉద్యోగుల ఆత్మీయ అభినందన సన్మాన సభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇన్నిరోజులు ప్రభుత్వానికి సేవ చేస్తూ ఈరోజు పదవీ విరమణ చేస్తున్న అధికారులు, సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. సామూహికంగా నిర్వహించిన పదవీ విరమణ మహోత్సవం జీవితకాలం గుర్తించుకునే అరుదైన కార్యక్రమం అన్నారు.

పదవీ విరమణ చేసిన ఉద్యోగులందరికీ ఆరోగ్యం బాగుండాలని, భవిష్యత్తులో మీ కుటుంబానికి, మీ పిల్లలకు సహకారంగా వుండాలని ఆకాంక్షించారు. అనంతరం పదవీ విరమణ పొందిన వారికి ఘన సన్మానించి ఒక మొక్క, మెమొంటో అందచేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గ్రూప్ ఫోటో దిగారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా రిజిస్టర్ భార్గవ్, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, హౌసింగ్ పిడి శైలజ, డిసిఓ అరుణకుమారి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, వివిధ శాఖల అధికారులు, పదవీ విరమణ పొందన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

04ATP13_04ATP13.qxd 31-05-2025 PM 10:25 Page 1



# ఇది మాట మీద నిలబడే ప్రభుత్వం...

## పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత.

## ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్న ఎమ్మెల్యే పరిటాల సునీత


పెన్షన్ దారులకు పింఛన్ పంపిణీ చేస్తున్న దృశ్యం.

**అనంతపురం రూరల్, మే 31 ప్రభాతవార్త :**
క్యాలండర్ లో డేట్ మారక ముందే ఇంటి వద్దకే వచ్చి పింఛన్ అందిస్తున్న ప్రభుత్వం ఇది అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండల కక్కలపల్లి కాలనీ పంచాయతీ పరిధిలోని పిల్లిగుండ్ల కాలనీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కాలనీకి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు స్థానిక టీడీపీ నాయకులు, కాలనీ వాసులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అధికారులు, నాయకులతో కలసి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేశారు. అలాగే లబ్ధిదారులతో మాట్లాడి పింఛన్లు నెల నెల అందుతున్నాయా.. సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి ఇస్తున్నారా లేదా అన్నది ఆరా తీశారు. అలాగే ప్రభుత్వ పనితీరు గురించి కూడా తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పింఛన్ల పంపిణీ పై ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయన్నారు. క్యాలండర్ లో 31వ తేది మారక ముందే ఇంటివద్దకు పింఛన్లుఅందిస్తుండటంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఒకేసారి వెయ్యి రూపాయలు పింఛన్ పెంచామన్నారు. నిన్నటి వరకు హామీలు అమలు చేయడం లేదని విమర్శలు చేస్తున్న వారికి బుద్ధి చెప్పే విధంగా జూన్ నెలలోనే అమ్మకు వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలవుతాయన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా 15వేలు చొప్పున అందజేస్తారన్నారు. అలాగే అన్నదాత సుఖీభవ కింద రైతులకు పెట్టుబడి సాయం అందిస్తామన్నారు. ఆగష్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు. ఇది మాట మీద నిలబడే ప్రభుత్వం అని.. ఓ వైపు అభివృద్ధి, ఇంకో వైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్టు ఎమ్మెల్యే సునీత చెప్పారు.


ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న నాయకులు కార్యకర్తలు.


నూతన పెట్రోల్ బంకును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే.

పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీత.అనంతపురం కళ్యాణదుర్గం రోడ్డు, చిన్నంపల్లి బస్ స్టాప్ సమీపంలో నూతనంగా నిర్మించిన బోధపాటి పెట్రోల్ బంక్ ను ఎమ్మెల్యే సునీత ప్రారంభించారు. స్థానిక టీడీపీ సీనియర్ నాయకుడు కొండయ్య నూతన పెట్రోల్ బంక్ ను ఏర్పాటు చేశారు. అనంతపురంకళ్యాణదుర్గం మార్గంలో ఏర్పాటు చేసిన ఈ పెట్రోల్ బంక్ వాహనదారులకు సౌకర్యవంతంగా ఉందన్నారు. వినియోగదారులకు నాణ్యత, కచ్చితత్వంతో పెట్రోల్, డీజిల్ అందేలా చూడాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు, మండల కన్వీనర్, మాజీ కన్వీనర్, మాజీ జెడ్పిటిసి, క్లస్టర్ ఇంచార్జిలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మండల స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురం నియోజకవర్గంలో ఫించన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

## -పాల్గొన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

## -సచివాలయం ఉద్యోగిని బెదిరించిన వ్యక్తిపై చర్యలు తప్పవన్న ఎమ్మెల్యే

**అనంతపురం కలెక్టరేట్, మే 31 ప్రభాతవార్త**
గాలి జనార్దన్‌రెడ్డి తరహాలో లిక్కర్ స్కామ్‌లో జగన్ అండ్ కో కూడా జైలుకు వెళ్లక తప్పదని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో శనివారం ఆయన పలు కాలనీల్లో ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా నారాయణపురం గ్రామపంచాయితీలోని సోమనాథ్‌నగర్ చౌరస్తా నుండి పింఛన్ల పంపిణీని ప్రారంభించారు. అనంతరం 41వ డివిజన్‌లోని హనుమాన్‌కాలనీ 60వ సచివాలయం వద్ద, 50వ డివిజన్ లోని టి.టి.డి కళ్యాణమండపం వద్ద, 44వ డివిజన్ 1వ రోడ్డు ఏడిసిసి బ్యాంకు వద్ద కూడా పింఛన్లు పంపిణీ చేశారు. ప్రతి నెలా సచివాలయం సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పింఛన్ల పంపిణీ చేస్తున్నారా లేదా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. తమకు నెల నెలా క్రమం తప్పకుండా ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే 3 వేల రూపాయలు వున్న ఫించన్‌ను 4వేలకు పెంచామన్నారు. పూర్తిగా అనారోగ్యానికి గురైన వారికి 15వేల రూపాయలు ఫించన్ ఇస్తున్నట్టు తెలిపారు. జూన్ 1వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే మే 31 తారీఖునే ఫించన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. వైసిపి హయాంలో 2 వేలు వున్న ఫించన్‌ను 3 వేలు చేసేందుకు ఐదేళ్లు పట్టిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేసి 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. 200 అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించామన్నారు. ప్రజల భూములను కాజేసే విధంగా వున్న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసినట్లు వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 7లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చి 6 లక్షల ఉద్యోగాలు కల్పిస్తున్నారన్నారు. కడపలో మహానాడు అత్యంత ఘనంగా జరిగిందన్నారు. ఇది చూసిన వైసిపి నాయకులకు మైండ్ బ్లాక్ అయిందన్నారు. మైనింగ్ కేసుల్లో గాలి జనార్ధన్ రెడ్డి, రాజగోపాల్, ఐఎఎస్ శ్రీలక్ష్మి వంటి వారు జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. అప్పట్లో జగన్‌రెడ్డి చేసిన పనుల వల్ల ఐఎఎస్‌లు, మంత్రులు కూడా జైలు బాట పట్టారన్నారు. ఇప్పుడు లిక్కర్ స్కాంలో కూడా ధనుంజయరెడ్డి, గోవిందప్పతో పాటు వైసిపి హయాంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు చివరకు జగన్ కూడా జైలుకు వెళ్లక తప్పదన్నారు. రెండు రోజుల క్రితం సచివాలయం ఉద్యోగిని స్థానిక టిడిపి నాయకుడు ఫోన్లో దూషించిన సంఘటన మీద స్పందిస్తూ ఉద్యోగుల మీద ఎవరైనా దురుసుగా వ్యవహరిస్తే ఉపేక్షించేది వుండదన్నారు. ఏ పార్టీ వారైనా చర్యలు వుంటాయన్నారు. ఈ విషయంలో చట్టం తన పని తాను చేసుకెళ్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బాలస్వామి, తహశీల్దార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


ఫించన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

# విలువలతో కూడిన విద్య పిల్లల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుంది -జిల్లా ఎస్పి జగదీష్


కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పి జగదీష్


ప్రశంసాపత్రాన్ని అందచేస్తున్న జిల్లా ఎస్పి

**అనంతపురం కలెక్టరేట్, మే 31 ప్రభాతవార్త**
విలువలతో కూడిన విద్య పిల్లల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని జిల్లాఎస్పి పి.జగదీష్ పేర్కొన్నారు. శనివారం జరిగిన పోలీసు పిల్లల సమ్మర్ క్యాంపు -2025 ముగింపు కార్యక్రమంలో ఎస్పి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ పిల్లలకు కేవలం చదువే కాకుండా వారి భవిష్యత్తుకు ఉపయోగపడే ఇతర రంగాల్లో రాణించే విధంగా నేర్పించాలన్నారు. వేసవి సెలవుల్లో పిల్లలు ఫోన్లు, టివిలు, ల్యాప్‌టాప్‌లతో సమయం వృధా చేయకుండా వారిలో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడానికి ప్రతీ ఏటా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో పోలీస్ పిల్లల సమ్మర్ కోచింగ్ క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు. పిల్లల శారీరక, మానసిక మరియు సామాజిక అభివృద్ధికి దోహదపడటమే కాకుండా పిల్లలకు ఆటలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యా సంబంధిత అంశాలను ఈ సమ్మర్ క్యాంపులో అందించడం జరిగిందన్నారు. అనంతరం సమ్మర్ కోచింగ్ క్యాంపులో వివిధ పోటీల్లో రాణించిన విద్యార్థులను అభినందిస్తూ మై భారత్ విభాగం వారి సహకారంతో మెడల్, మెమొంటో, ప్రశంసాపత్రాలను ఎస్పి చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పి ఇలియాజ్‌బాష, ఏ.ఆర్ డిఎస్పి నీలకంఠేశ్వరరెడ్డి, మై భారత్ స్టేట్ కో ఆర్డినేటర్ భరత్‌కుమార్, ఆర్ఐలు పవన్‌కుమార్, మధు, బాబు, రాముడు, ఆర్ఎస్ఐ లు మగ్బూల్‌బాష, బాబ్జాన్, రమేష్‌నాయక్, పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, సూర్యకుమార్, శ్రీనివాసులనాయుడు, లక్ష్మినారాయణ, పోలీస్ రక్షక్ ప్రీప్రైమరీ స్కూల్ పిల్లలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు పెన్షన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ


పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,

**మడకశిర టౌన్ మే 31 ప్రభాతవార్త**
అవ్వ తాతలకు ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు పాల్గొన్నారు. శనివారం రోళ్ల మండలంలోని దాసప్ప పాళ్యం, గొట్టుగుర్కి గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో టీటీడీ పాలకమండలి సభ్యులు, ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. పెన్షన్ల పంపిణీకి వచ్చిన ఎమ్మెల్యే రాజును దాసప్ప పాళ్యం, గొట్టుగుర్కి గ్రామస్తులు ఘనంగా స్వాగతించారు. తమ అభిమాన ఎమ్మెల్యే తమ గ్రామం రావడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే, ఇతర నాయకులపై పూలవర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి పెన్షన్లు అందించి వారితో కాసేపు ముచ్చటించారు. అదేవిధంగా ఆయా గ్రామాల గ్రామస్తులు తమ సమస్యలను ఎమ్మెల్యే ఖి మాజీ ఎమ్మెల్సీ ల దృష్టికి తీసుకురాగా వాటిని సకాలంలో పరిష్కరిస్తామని వారు వారికి హామీ ఇచ్చారు. గ్రామస్తులు, పెన్షనర్లతో కాసేపు ఎమ్మెల్యే అప్యాయంగా, సరదాగా ముచ్చటించి తమ గ్రామంలో జరిగే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఆరా తీశారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మండలస్థాయి నాయకులు, స్థానిక నాయకులు, బీజేపీ, జనసేన పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## జూన్ లో తల్లికి వందనం రూ.15 వేలు

## ఆగస్టులో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,


పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి టిడిపి నాయకులు దృశ్యం

**కొత్త చెరువు మే 31 ప్రభాతవార్త.**
పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. నియోజవర్గం లోని కొత్త చెరువు మండలం పరిధిలోని నాగిరెడ్డిపల్లి , ఇరగంపల్లిలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా పేదలకు పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ పేదలకు సకాలంలో పింఛన్ల మంజూరుకు కూటమి ప్రభుత్వం అందజేస్తోందని తెలిపారు. పేదలకు ఈరోజు పింఛన్లు పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. ఇంటిలో చదువుకొనే ప్రతి విద్యార్థికి జూన్ మాసంలో రూ.15 వేలు తల్లికి వందనం అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు.ఆగస్టులో మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని వెల్లడించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలుచేస్తామని పేర్కొన్నారు. ఇరగం పల్లి నుంచి తలమర్లకు సుమారు 2 .56 కిలోమీటర్లు తారు రోడ్డు రూ.94 లక్షలు మంజురైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తానని , ఏ సమస్య వచ్చినా తనకు నేరుగా లేదా వాట్సాప్ ద్వారా పిర్యాదు చేస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. మంచి చేసే ముఖ్యమంత్రి చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఆశీస్సులు ఉండాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీసిందని అయినప్పటికీ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తోందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో 18 కోట్లతో రహదారుల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎడాదిలోనే రాష్ట్రంలో అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చల్ల సాల్లక్క గారి శ్రీనివాసులు కన్వీనర్ లు రామకృష్ణ శ్రీనివాసులు బండ్లపల్లి , ఇండ్ల వెంకటం పల్లి వెంకట్ రెడ్డి , బండ్లపల్లిరాజు,మల్లి రెడ్డి ,ప్రధాన కార్యదర్శి గంగాధర్, మైలే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక ఒత్తిడులను అధిగమించి ప్రశాంతతను పెంపొందించుకోవచ్చు

## -కమిషనర్ బాలస్వామి


యోగా నిర్వహిస్తున్న కమిషనర్ బాలస్వామి

**అనంతపురం మే 31 ప్రభాతవార్త**
ప్రతి రోజూ యోగా చేయడం వల్ల మానసిక ఒత్తిడులను అధిగమించి ప్రశాంతతను పెంపొందిచుకోవచ్చని నగరపాలక సంస్థ కమిషనర్ బి.బాలస్వామి పేర్కొన్నాడు. శనివారం యోగాంధ్ర, యోగమాసోత్సవాన్ని పురస్కరించుకుని నగరపాలక సంస్థ ఉద్యోగులకు యోగాభ్యాసన నిర్వహించామన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవనానికి ప్రతిఒక్కరూ ప్రతి రోజూ కొంత సమయం కేటాయించుకుని యోగా సాధన చేయాలన్నాడు. ఈ యోగా మాసాత్సోవం నిర్వహణలో భాగంగా ప్రతి రోజూ ఒకశాఖ ఉద్యోగులతో యోగభ్యాసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నాడు. ఈ యోగా కార్యక్రమంలో సరైన శ్వాస విధానాలు, వివిధ రకాల శారీరక , మానసిక ఆరోగ్య సమస్యలకు గొప్ప పరిష్కారాన్ని అందించే మెలుకవలను సురేష్ యోగాలయ్ వ్యవస్థాపకులు సురేష్ ఈశాపతి యోగా గురువు తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో డిప్యూటి కమిషనర్ డాక్టర్ పావని, సూపరింటెండెంట్ ఇంజనీరు చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.ఎల్.నరసింహాతో పాటు నగరపాలక సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజల మనస్సు గెలుచుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

## ఇరంగంపల్లిలో ఇళ్ల ముందు పారుతున్న మురుగు నీటి మడుగు పై ఎమ్మెల్యే సీరియస్.

## తక్షణం తొలగించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం


ఇరుగం పల్లిలో అపరిశుభ్రంగా మురుగు నీటితో ఉన్న దృశ్యం.

**కొత్త చెరువు మే 31 ప్రభాతవార్త.**
ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్థానికంగా ప్రజల సమస్యలపై తక్షణం స్పందించి ప్రజల మనస్సు గెలుచుకున్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్త చెరువు మండలం ఇరగం పల్లి లో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానికంగా ఇళ్ల ముందు మురుగు నీరు నిలిచి దోమలు ఈగలు వాలి రోగాలు వస్తున్నాయని ప్రజలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. తక్షణం స్పందించిన ఎమ్మెల్యే వెంటనే జేసిబిని పిలిపించి మురుగు నీటిని తొలగించాలని స్థానిక ఎంపీడీఓ నటరాజ్ , గ్రామ కార్యదర్శి ఆదేశించారు. అప్పటికప్పుడే జేసిబి ద్వారా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి దగ్గర ఉండి మురుగు నీటి మడుగును తీయించారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పని తీరుపై ఇరగం పల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.


మురుగునీటితో ఉన్న ప్రాంతాన్ని జెసిబి తో శుభ్రం చేయిస్తున్న ఎమ్మెల్యే పల్లె సుందర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి దృశ్యం

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

## - టిడిపి జిల్లా అధ్యక్షునితో కలిసి పంపిణీ చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం


వృద్ధురాలికి పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జయరాం

**గుంతకల్లు, మే 31 ప్రభాతవార్త**
ఎన్టీఆర్‌భరోసా పెన్షన్లను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం శనివారం టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడుయాదవుతో కలిసి పంపిణీ చేశారు. పట్టణంలోని 33వ వార్డు బెంచికొట్టాలలోవృద్ధాప్య,వితంతు, వికలాంగ పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 35,880 మంది లబ్ధిదారులకు గాను 16,12,64,500 రూపాయలు అందచేయడం జరుగుతోందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 1వతేదీనే పండగ వాతావరణంలో వృద్ధులు, వికలాంగుల ముఖాల్లో ఆనందం చూస్తూ పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో కొత్తగా 84 వేల వితంతు పెన్షన్లు ఇవ్వబోతున్నామని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండలఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, మున్సిపల్ కమీషనర్ నయీమ్‌అహ్మద్, తహశీల్దార్ రమాదేవి, కౌన్సిలర్ విద్యారాణి, వార్డుఇన్‌చార్జ్ శ్రీనివాసులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.


పూజలు నిర్వహించి కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**కుట్టు మిషన్ల శిక్షణ కేంద్రం ప్రారంభం**
:కూటమి ప్రభుత్వం బిసి పేద మహిళలకు మంజూరు చేసిన నాలుగు కుట్టు మిషన్ల కేంద్రాలను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం శనివారం ప్రారంభించారు. మూడు నెలల పాటు శిక్షణ కేంద్రాల్లో కుట్టుమిషన్ నేర్చుకున్న మహిళలకు సర్టిఫికెట్‌తో పాటు ఉచిత కుట్టు మిషన్లను ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# సామాజిక చైతన్యంతోనే సమాజంలో మార్పు...

## న- మడకశిర నుంచి మార్పునకు శ్రీకారం

## -మూఢనమ్మకాలను పారద్రోలదాం,ప్రతి ఒక్కరు పౌర హక్కుల పై అవగాహన పెంచుకోవాలి .. జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పి రత్న,

**మడకశిర టౌన్ మే 31 ప్రభాతవార్త,**
ఆధునిక యుగంలో కూడా సామాజిక అంతరాలు, మూఢనమ్మకాలు అక్కడక్కడ కొనసాగుతుండడం బాధాకరమని, పౌర హక్కుల పరిరక్షణ కోసం సామాజిక చైతన్యంతో ముందడుగు వేయాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఐపీఎస్ పిలుపునిచ్చారు. శనివారం మడకశిర నియోజకవర్గం లోని బుల్లసముద్రం గ్రామంలోని సూర్య విద్యానికేతన్ పాఠశాల ఆవరణంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవ సివిల్ రైట్స్ డే కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఐపీఎస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు,చదువు, సామాజిక చైతన్యంతోనే పరిస్థితుల్లో మార్పు వస్తుందని, ఒక గొప్ప మార్పునకు మడకశిర నుంచే అందరం కలిసి శ్రీకారం చుట్టాలని పేర్కొన్నారు.మడకశిర నియోజకవర్గ ప్రాంతంలో ఇంకా అక్కడక్కడ రెండు గ్లాసుల పద్ధతి కొనసాగుతుండడం ఇటువంటి వాటికి స్వస్తి చెప్పాలన్నారు. ప్రాథమిక హక్కుల్లో స్వేచ్ఛ, సమానత్వం ముఖ్యమైనవన్నారు. ఈ హక్కులను కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరిలో చైతన్యం అవసరమన్నారు. జిల్లాలో బాల్యవివాహాలను నియంత్రించడంతోపాటు మహిళలపై అఘాయిత్యాలను అరికట్టేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిరంతర కృషి చేస్తున్నామన్నారు. సాంఘిక వివక్షకు ప్రధానంగా బలైపోతున్న బలహీనవర్గాలు, మహిళలు, చిన్నపిల్లలను రక్షించేందుకు రాజ్యాంగంలో పటిష్టమైన చట్టాలు ఉన్నాయన్నారు. అన్ని రకాల వివక్షలను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలన్నారు.పౌరుల హక్కుల పరిరక్షణకు చట్టం పూర్తిగా సహకరిస్తుందన్నారు. సామాజిక వివక్ష, అంతరాలు తొలగించేందుకు ధైర్యంగా ప్రతి ఒక్కరూ ఫిర్యాదు చేయడానికి ముందు ఉండాలన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ కృషివల్లే అనేక హక్కులు కల్పించడం జరిగిందన్నారు .జిల్లాలో మహిళలు, చిన్నపిల్లలు, బలహీన వర్గాలపై ఎలాంటి దాడులు జరిగినా చట్టరీత్యా కఠినంగా శిక్షిస్తామన్నారు. అభివృద్ధికి ఎక్కువ అవకాశం ఉన్న ప్రాంతం మడకశిర అని, ఇలాంటి ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి సామాజిక చైతన్యంతో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ప్రధానంగా ఈ ప్రాంతంలో బాల్య వివాహాలు రోడ్డు ప్రమాదాలు , అసాంఘిక కార్యకలాపాలు ,అరికట్టే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు,తాసిల్దార్ కరుణాకర్ ,సిడిపిఓ, నాగ మల్లేశ్వరి లు మాట్లాడుతూ: తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని, చిన్న వయసులోనే పిల్లలకు బాల్య వివాహాలు చేయడం నేరమని వారు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ టీం, కళాజాత బృందాలు పాటలతో ఆకట్టుకున్నాయి. ఈ సభలో పలు సమస్యలను ఎస్పీ రత్న దృష్టికి తీసుకురావడంతో ఆ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ, బాధితులకు పరిహార అందించే సమాచార పోస్టర్లను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ లతో సర్పంచ్ రంగమ్మ, తాసిల్దార్ కరుణాకర్ ,సిడిపిఓ మల్లేశ్వరి, సిఐ లు నాగేష్, రాజ్ కుమార్, ఎస్ బి ఎస్ ఐ ముని ప్రతాప్, పలువురు ప్రముఖులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.


పౌర హక్కుల దినోత్సవ సభకు హాజరైన మహిళలు,